## మన్నెగూడ లోని విజయ్ జె బి ఇన్ఫ్రా గ్రూప్ ఆఫీసులో భారీగా ధర పలికిన వినాయకుని లడ్డు



**తుర్కయంజాల్ సెప్టెంబర్ 1 ( భారత జ్యోతి)** సోమవారం మన్నెగూడ లోని విజయ్ జె బి ఇన్ఫ్రా గ్రూప్ ఆఫీస్ లో మహా గణనాధుని మట్టి విగ్రహం ప్రతిష్టించడం జరిగింది. ఐదు రోజుల పూజలు అందుకున్న మహా గణనాథుడిని ఊరేగింపుకు ముందు లడ్డు వేలం పాట వేయడం జరిగింది. వేలంపాటలో విజయ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ పెద్ద మొత్తంలో వేలంపాటలో పాల్గొన్నారు పెద్ద లడ్డును అదే కంపెనీకి చెందిన ఈ డి కొంగల కిరణ్ 9,80,000 ఒక్క రూపాయి కి దక్కించుకున్నారు. గణనాధుని చిన్న లడ్డును అదే కంపెనీకి చెందిన ఈ డి కార్ల ప్రదీప్ కుమార్ ఆరు లక్షల ఒక్క రూపాయికి దక్కించుకున్నారు. అందుకు కంపెనీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ స్ సిహెచ్ విజయ్ కుమార్ రెడ్డి, డి. అశోక్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మొత్తంలో ఈడీస్, ఎస్జీఎం, జిఎంలు ఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చందానగర్ లో చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా గుట్టురట్టు

**- ప్రధాన నిందితునితోపాటు ముఠా సభ్యుల అరెస్ట్**

**- చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**






**భారత జ్యోతి,శేరిలింగంపల్లి:** ఐదేళ్లలోపు పిల్లలే లక్ష్యంగా చేసుకొని కిడ్నాప్ చేసి అమ్మేస్తున్న ముఠా గుట్టును చందానగర్ పోలీసులు రట్టు చేశారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడిని పట్టుకున్న పోలీసులు, ఈ ముఠాలోని పలువురిని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చందానగర్ సీఐ విజయ్, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ వెల్లడించారు.గత నెల 26న లింగంపల్లిలోని పోచమ్మ గుడి దగ్గర ఓ గుడిసెలో పోచమ్మ అనే మహిళ నివసిస్తుంది. అయితే ఆమెకు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో ఉండగా తన నాలుగేళ్ల కొడుకు అఖిల్ కనిపించకుండాపోయాడు. ఈ మేరకు ఆమె చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారం గా కేసు నమోదు చేసిన చందానగర్ పోలీసులు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.చందానగర్ పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేసి నరసింహ్మారెడ్డిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయగా ఈ కిడ్నాప్ ముఠా అసలు భాగోతం వెలుగులోకి వచ్చింది. ఈ ముఠా కాచిగూడ, లింగంపల్లి ప్రాంతాలలో చిన్నారులను అపహరించి, మోహద్ ఆసిఫ్, రిజ్వానా సహకారంతో తల్లిదండ్రులు లేని వారికి అమ్మినట్లు బయటపడింది.సిద్దిపేటకు చెందిన రిజ్వాన స్థానికంగా మెడికల్ ప్రాక్టీస్ చేస్తుంది. పిల్లలు లేని దంపతులకు పిల్లలను అందజేస్తానని ఒప్పందం చేసుకుని, వారి వద్ద భారీగా డబ్బులు వసూల్ చేస్తుంది. అనుకున్న విధంగా పిల్లలను సప్లై చేసేందుకు గాను ఆమె సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు ప్రాంతానికి చెందిన ఆయుర్వేద మెడిసిన్ ప్రాక్టీస్ చేస్తున్న చిలుకూరి రాజు, అదే ప్రాంతానికి చెందిన కూరగాయల వ్యాపా రి మొహద్ ఆసిఫ్, హైదరాబాద్ మూసాపేట్ కు చెందిన తాపీ మేస్త్రీ నర్సింహ్మా రెడ్డి, సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరుకు చెందిన బాలరాజులతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేసుకుంది.వీరు రైల్వే స్టేషన్లు, ఏకాంత ప్రదేశాలలో ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి, కొద్ది రోజుల పాటు గమనించి, తరువాత వారిని అపహరించి, పిల్లలు లేని వారికి అమ్మేస్తారు. ఈ ప్రక్రియలో మహమ్మద్ ఆసిఫ్ ద్వారా రిజ్వానా పిల్లలను విక్రయించేది. ఆసిఫ్ ద్వారానే డబ్బులు తీసుకుని తల్లిదండ్రులకు సరఫరా చేసేవారు. ఈ ముఠా విక్రయాలు జరిపిన ఆరు మంది చిన్నారులను కాపాడారు.ఈ ముఠా అపహరించిన చిన్నారుల్లో 1. అఖిల్ (1 సంవత్సరం ), 2. అరుణ్ (3 సంవత్సరాలు), 3. అమ్ములు (8 నెలలు) (తల్లిదండ్రులు గుర్తించాల్సి ఉంది), 4. లాస్య, (5 సంవత్సరాలు) (తల్లిదండ్రులు గుర్తించాల్సి ఉంది). 5. ఆద్విక్, (2 సంవత్సరాలు )(గుర్తించబడ్డారు) 6. ప్రియ, ( 1 సంవత్సరం ) ఉన్నారు. చందానగర్ పోలీసులు చిన్నారులందరిని రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులకు అప్పగించారు.

## ఎకో ఫ్రెండ్లీ గణపతిని దర్శించుకున్న ఎల్ఎన్ కన్స్ట్రక్షన్ అధినేత



**ఎల్బీనగర్ భారత జ్యోతి** కొత్తపేట డివిజన్ న్యూ సమతాపురి కాలనీలో తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 63 అడుగుల మహా గణపతిని ఎల్ ఎన్ కన్స్ట్రక్షన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శివ రెమిడాల శనివారం తన కుటుంబ సభ్యులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి స్వామి ఆశీర్వాదం పొందారు. కలకత్త నుండి తెచ్చిన గంగమట్టి, పంట పొలాల నుండి తెచ్చిన బంకమట్టి, సుతిలి, వరిపొట్టు, కర్రలు ఉపయోగించి వాటర్ కలర్స్ తో 63 అడుగుల మట్టిగణపతిని తయారుచేసిన వినాయకుడు ప్రతిమ చూపరులను ఆకట్టుకుంటుంది. విగ్రహం నిర్మాణం చేసిన చోటనే ఫైర్ ఇంజన్లతో నిమజ్జనం చేస్తామని యూత్ అసోసియేషన్ సభ్యులు దిశకు తెలిపారు. ఈకార్యక్రమంలో గోపీచంద్ రెమిడాల, యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.యాడ్ అబ్లిగేషన్ గమనించగలరు.

## తల్లిమీద ప్రేమతో 10వ సారి అన్నదానం






**నల్లగొండ భారత జ్యోతి (సెప్టెంబర్ 01)**

తల్లి మీద ప్రేమను వారి కుమారులు ప్రతినెల అనాథలకు, బిక్షాటన చేసేవారికి అన్నదానం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న సంఘటన నార్కట్పల్లి లో చోటుచేసుకుంది. నార్కెట్ పల్లి, దాసరిగూడెం వాస్తవ్యులు పోలగోని బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు పొలాగోని నాగరాజు వారి తల్లిమీద ప్రేమతో ప్రతి నేల బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా అన్నదానం చేయడం జరుగుతుంది. కుమారుడు మాట్లాడుతూ మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని ని ఇంత పెద్ద వాళ్ళని చేసింది. మా మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాది, ఆలా ఉండానికి ప్రతి నేల నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది.దైద నాగరాజు మాట్లాడుతూ ఈ సంస్థ లో 10వ సారి అన్నదానం చేపియడం అనేది మాకు పోలగోని నాగరాజు భగవంతుడుతో సమానం ఎందుకంటే అతను 5000 ఇచ్చి అన్నదానం జరిపియ్యడం వలన వంటలు వండే అతను, కూరగాయలు అతను, కిరణం షాప్ అతను, నిరూపొసే అతను ప్లెక్సీ అతను రిక్షా అతను విరిందరికి జీవనోపాధి దొరుకుతుంది, అభాగ్యుల ఆకలి తీరుతుంది,ఇంతకు మించిన దేవుడు మాకు ఎవ్వరున్నారు అని అన్నం తిన్న అతను దాతను దీవించిరి.ఇక్కడ ఒక వ్యవస్థ నే నడుస్తుంది అని తెలియజేసాడు.ఈకార్యక్రమంలోపోలగోని ప్రవీణ్, చందు పాల్గొన్నారు.

## నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చైన్ స్నాచింగ్.




**ఎల్బీనగర్ సెప్టెంబర్ 1 భారత జ్యోతి** గౌరెల్లి కీ చెందిన వీరమ్మ వయసు. 65 సంవత్సరాలు నివాసం గౌరిల్లి గ్రామం హయత్ నగర్ మండల్,. రంగం రెడ్డి జిల్లా మధ్యహ్నం సుమారు 2 గంటల సమయం లో గ్రామం లోని మీ సేవ సెంటర్ కి ఆధార్ అప్ డేట్ కోసం వెళ్లి వస్తుండగా గౌరేల్లి గ్రామం బొడ్డురాయి దాటిన తర్వాత ఆమె వెనుకాలే పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు. తెలియని వ్యక్తులు ఆమె మెడ లోని 3 తులాల బంగారు పుస్తెలా తాడు. లాక్కొని వెళ్లినారు. దీంతో బాధితురాలు నాగోల్ పోలీస్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నాగోల్ పోలీస్ లు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు

## స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## - సిపిఎం



**భారత జ్యోతి (సెప్టెంబర్ 01)**

స్థానిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున విమర్శించారు. నాంపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ముఖ్యంగా లక్ష్మణాపురం ప్రాజెక్టును పూర్తి చేసి ముంపు బాధితులకు ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి 24 గంటల వైద్యం అందించి,డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మహిళకు రూ.2500 ఆర్థిక సహాయం హామీని వెంటనే అమలు చేయాలని గుర్తు చేశారు.మండల వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు.గత నాలుగు సంవత్సరాలుగా అర్హత ఉన్న వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు మంజూరైనప్పటికీ నిధుల కొరత పేరుతో ఇవ్వకపోవడం అన్యాయం అని మండిపడ్డారు.గ్రామాల్లోని బురదమయ రహదారులను సీసీ రోడ్లుగా మార్చి, గ్రామాల మధ్య లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, మురికి కాలువలు నిర్మిం చాలని డిమాండ్ చేశారు.నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అని పట్టుబట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లె నాంపల్లి రమణ, అందుగుల రాములు, కొమ్ము కృష్ణ, కొండల్ కొమ్ము యాదగిరి, బుడిగపాక యాదగిరి, పలస సైదులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీరు అందించాలి.

**- ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించిన వైసిపి నాయకులు.**




**తనకల్లు సెప్టెంబర్ 1 (భారత జ్యోతి**

తనకల్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణాజలాలను హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని ప్రతి చెరువుకు నీరు అందించాలని,ప్రతి చెరువులను నింపాలని మండల ప్రజల రైతుల ఆకాంక్షలను నెరవేర్చాలని ప్రతి గ్రామంలోనూ త్రాగు,సాగు నీరు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని విన్నవిస్తూ గ్రామంలోని ప్రతి చెరువుకు నీరు అందించాలని తద్వారా రైతాంగం వారి సాగుభూములను వాడుక లోకి తెచ్చి, పంటలను పండించే విధంగా చేయడం ప్రథమ కర్తవ్యం గా భావిస్తూ రైతంగానికి తోడుగా నిలవాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది.ఇందులో భాగంగా తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేస్తున్న తనకల్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి,దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయిస ంజీవరెడ్డి దేశాయ్,కరే.నరేంద్ర,బిఎస్ నిజాం, హరినాథ్ రెడ్డి,లక్ష్మిరెడ్డి,సూర్యనారాయణ, నరసింహులు,ఎస్ అమీర్ భాష, రమణ,మొరపు ప్రకాష్,ప్రభాకర్ రెడ్డి,నరసిం హారెడ్డి, కొండకమర్ల తాహీర్. పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల సందర్భంగా మొక్కలు నాటిన కార్పొరేటర్.




**హయత్ నగర్ సెప్టెంబర్ 1 భారత జ్యోతి** హయత్ నగర్ రంగనాయకుల గుట్టలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ బిజెపి నాయకులు కానుగుల మహేష్, నాగరాజు, రాజు, లక్ష్మణ్, కమలా నవీన్, ప్రమోద్, కార్తీక్, నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.

**పేట్ బషీరాబాద్** శ్రీ రామ్ నగర్ లోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా ఇల్లు అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు.ఆర్గనైజర్ తో పాటు సెక్స్ వర్కర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్ కు తరలింపు.

## సచివాలయ నగర్ కాలనీ అభివృద్ధి చేస్తా

**- లచ్చి రెడ్డి .**




**వనస్థలిపురం సెప్టెంబర్ 1 భారత జ్యోతి**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్ భవనముకు నూతన లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, పెయింటింగ్స్ వేయించాలని సభ్యులు కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ సిటిజన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబశివరావు, కాలనీ మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మారావు,కాలనీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరామచంద్ర మిషన్ యోగ %ణతీ%. శివప్రసాద్, సీనియర్ సిటిజన్ ఫారం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరసరాజు, ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, కృష్ణ, చంద్రశేఖర్, మరియు కాలనీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, శ్రీధర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

